''ప్రియమైన విద్యార్థులారా
ఈరోజు మన పాఠశాలకు నిజంగా శ దినం.
గత వారం రోజులుగా మన పా ాలలో
విద్యావారోత్సవాలు జరుపుకుంటున్నా . ఈ
సందర్భంగా ఈవారం రోజులలో మన ఎన్నో
కార్యక్రమాలు చేపట్టాం. ఎన్నో ోటీలు
పెట్టుకున్నాం. వ్యాసరచన, వక్తృత్వం క్విజ్,
పద్యపఠనం, విద్య అందరికీ అందుబా ోనికి
రావాలంటే ఏం చేయాలి? అనే వివిధ ంశాల
మీద చర్చలు సాగించాలి. ఆయా ీలలో
విజేతలకు ఈరోజు బహుమ తులు కూడా
ఇవ్వదలిచాం. బహుమతి ప్రదానానికి మన
శాసనసభ్యులు ఎరకయ్యగారిని పిలవగ
ఆయన సంతోషంగా అంగీకరించినందు
ముందుగా ఆయనకు ధన్యవాదా
చెపుతున్నాను. విద్యార్థుల పేర్లు పిలవగ
వరుసగా ఒకరి తరువాత ఒకరు వచ్చి
బహుమతు లందుకుని ఎరకయ్యగారి
ధన్యవాదాలు తెలియచెయ్యవలసిన ది
తెలియచేసు న్నాను'' అ
ప్రధానోపాధ్యాయులు ముగించగా
విద్యార్థులంతా చప్పట్లు కొట్టారు.

ఆ తరువాత పాఠశాల తెలుగు మాస్టా
విజేతల పేర్లు చదవగానే విద్యార్థు
వరుసల్లో వెళ్లి బహుమతుల
అందుకుంటున్నారు. ఎమ్మెల్యేగా
బహుమ తులిస్తూ వాళ్ళతో కరచాలన
చెయ్యటమో, కాస్త ముద్దుగా ఉన్న వా
బుగ్గలు స్పృశించడమో చేసారు.

బహుమతి ప్రదానం ముగిసింది.

ప్రధానోపాధ్యాయులు వినయం
కాకర పాదులాగా వంకర్లు తిరుగుతూ '' య్యా!
విద్యార్థులకు రెండు మాటలు చె రా?''
అన్నారు. ఎమ్మెల్యే ఎరకయ్యగారు ము ంనిండా
సంతోషాన్ని పులుముకుని 'తప్పకుండా' ని లేచి
నిల్చున్నారు.

''ప్రియమైన సిన్నారులారా!

ఈరోజు నా జీవితంలో మరిసిపోలే . ఎన్ని
పన్లున్నా మీకాడ నేను కూకుండిపోనానంటే, నా మనసులో ఎక్కడో ఉండిపోయిన కోరిక సేతనే. సినా రోజుల్లో సదువుకుందామని ఎంత ఉబలాటపడినా నా తలిదండ్రులు నన్నెవసాయంలో దింపేసినారు. ఉన్న ఎకరన్నర

# ప్రజాసేవ

అప్పులకింద పోయింది. నానా బాదలు పడినాను. ఈనాటికి నా సొంత కష్టం మీద ఈ స్టేజికొచ్చినాను. నీనెలాగూ సదువుకోలేను.



అందుకే మీకందరికీ ఒకటే మాట. మీరందరూ సదూకోవాలి. మన పెబుత్వం ఇయ్యాల సదూకోసం ఎంతో కర్సు చేస్తోంది. ఎందుకో తెలుసా? మీరంతా సదుకున్నప్పుడే మంచి ఉజ్జోగాలు సెయ్యగల్రు. మంచి జీతాలు సంపాదించగల్రు. ఉదాహరణకు మీ ఎడ్మాష్టర్నే తీసుకోండి. 'మేస్టారూ? మీకెంత జీతం సెప్పండి?' అన్నాడు ఎమ్మెల్యే.

''పదిహేను వేలు'' వినయంగా జవాబిచ్చారు హెచ్.ఎం.

''సూసారా? మరి డాట్రుగారూ.. ఈనాటి ముఖ్య అతిథి..మీరు సెప్పండి డాట్రుగారూ, మీకెంత జీతమో?'' అధ్యక్షస్థానంలో ఉన్న డాక్టరుగార్ని ప్రశ్నించారు.

అయిష్టంగానే జవాబు చెప్పారు డాక్టరుగారు.

''సూసారా? మరి మీరూ సదూకుంటేనే, మంచి ఉజ్జోగాలొస్తాయి. మంచి జీతాలు వస్తాయి. అవునా?'' అన్నారు.

''అవును'' అన్నారు పిల్లలు కోరస్గా.

ముందు వరుసలో ఉన్న విద్యార్థి దేనికీ స్పందించకుండా కూర్చోటం ఎమ్మెల్యే కంట పడింది.

''ఒరే, అబ్బాయి. ఇలారారా!'' అన్నారు ఎమ్మెల్యే.

ఆ కుర్రాడు వేదిక మీదకొచ్చాడు.

''ఏరా, నువ్వు బాగా చదూకుంతావా?'' అన్నారు.

''ఊహూ..'' అన్నాడు వాడు.

అందరూ ఆశ్చర్యంగా వాణ్ణే చూసారు.

''ఏం?''

''మరేమో మా హెచ్.ఎం.గారెంతో చదువు కున్నారు. త్వరలో రిటైరైపోతారు. ఇంకా పదిహేను వేలే జీతం. డాట్రుగారూ అంతే. మరి మీరేమో ఏమీ చదూకోలేదు. ఎమ్మెల్యే అయిపోయారు. మీకూ కారుంది. మిమ్మల్ని అందరూ గౌరవిస్తారు. అందుకే నేను చదూకోను. ఎమ్మెల్యేనయి ప్రజాసేవ చేస్తాను'' అన్నాడు.

ఆ విద్యార్థి సమాధానంతో అంతవరకూ వెన్నెల కాంతులతో వెలిగిన వేదిక కరెంటు పోయినట్లయింది.

**-పి.వి.బి. శ్రీరామమూర్తి**
(విజయనగరం)




